ఆశారామ్‌ను వెంటనే విడుదల చేయాలి

కొత్తపేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీయోగా వేదాంత సేవా సమితి ప్రతినిధులు

ఆర్కేపురం, మార్చి 10 : సంత్ శ్రీ ఆశారామ్ బాపూ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే విడుదల చేసి వైద్య సదుపాయాలు కల్పించాలని శ్రీయోగా వేదాంత సేవా సమితి హైదరాబాద్ ఇన్‌చార్జి విజయ్ పరిఖ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు శ్రీయోగా వేదాంత సేవా సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో సంత్ శ్రీఅశారామ్ బాపును విడుదల చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పుడు ఆరోపణలతో బోధ్‌పూర్ జైల్లో 86 ఏండ్ల సంత్ ఆశారామ్ బాపూ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని.. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంత్ ఆశారామ్ తన జీవితమంతా సమాజ శ్రేయస్సు కోసం పనిచేశాడని.. అనారోగ్యం కారణాలతో ఖైదీకి మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంలో ఉదాసీనత పాటించాలని 2022లో సుప్రీం కోర్టు పేర్కొందని తెలిపారు. ప్రభుత్వాలు బాపూ ఆశారామ్ ప్రాథమిక హక్కులను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. దేశంలో కుంభకోణం, హత్య, మనీలాండరింగ్ ఇతర నిందితులకు ఉపశమనం లభించినప్పుడు అమాయకపు సన్యాసి ఆశారామ్‌కు ఎందుకు సరైన వైద్యం అందించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీయోగా వేదాంత సేవా సమితి హైదరాబాద్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహిళలు

మహిళా దినోత్సవం సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, మార్చి 10: సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. నందిహిల్స్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని గుర్తు చేశారు. సృష్టికి మూలం స్త్రీ అని.. పురుషులతో సమానంగా మహిళలను గుర్తించాలని తెలిపారు. మహిళలు ఐకమత్యంగా ఉంటూ.. 33 శాతం రిజర్వేషన్లను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, బుగ్గవీటి సరళ, రచయిత డి.కమల, విజయ, జ్యోతి, సైదా, లక్ష్మి, స్వేత, అరుణ, రవళీ, ఉమా, పల్లవి, సౌందర్య, సునంద, మంగ, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

ప్రతిభను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు

విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, మార్చి 10 : విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతోగానో ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జల్‌పల్లి మున్సిపాలిటీ కాలనీలో షైన్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బేర బాలకిషన్, ఆకుల అరవింద్, మురుకుంట్ల అరవింద్

ఆర్కేపురం, మార్చి 10: సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలకిషన్, ఆకుల అరవింద్ కుమార్ తెలిపారు. ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్ జేబీ కాలనీలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల్లో విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బబ్బురి ఆనంద్‌గౌడ్, యాండ్రా లోకేశ్‌గౌడ్, గొరిగే రాకేశ్‌గౌడ్, కబీర్దాస్‌గౌడ్, శంకర్‌బాబు తదితరులు ఉన్నారు.

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 10 : పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్.శ్రీనివాస్ అన్నారు. రంజాన్ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మసీదుల నిర్వాహకులతో ఆదివారం సాయంత్రం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రంజాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు అందజేశారు. డీసీపీ మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారు ఒకరి పండుగలను ఒకరు గౌరవించుకుంటూ స్నేహభావంతో సాగాలన్నారు. పండుగల నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు తమ సహకారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. సమావేశంలో రాజేంద్రనగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.మధు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఏపీ సీఎస్

ఆర్కేపురం, మార్చి 10 : ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కేఎస్. జవహర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ సువర్ణలత దంపతులు ఆయనను శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

సమస్యలు పరిష్కరిస్తాం: ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



కుర్మగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ. చిత్రంలో ఎమ్మెల్యే జాఫర్ హుసేన్, కార్పొరేటర్ ముజఫర్ హుసేన్

మాదన్నపేట, మార్చి 10: యాకుత్‌పుర నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తామని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఆదివారం కుర్మగూడ, రైన్‌బజార్, సంతోష్‌నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ పాతబస్తీలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఎంఐఎం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మెరాజ్ హుసేన్, సంతోష్‌నగర్ కార్పొరేటర్ ముజఫర్ హుసేన్, నాయకులు షేబాజ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

మండల కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడంతో ఇష్టాను సారంగా వెళ్తున్న వాహనాలు

కందుకూరు, మార్చి 10 : హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కందుకూరు మండల కేంద్రంతో పాటు రాచులూరు, కొత్తూరు, గూడూరు, కొత్తగూడ, దెబ్బడగూడ, ముచ్చర్ల దాసర్లపల్లి గేట్ల వద్ద ఆయా గ్రామాలకు వెళ్లేందుకు మలుపు తిరిగే సమయంలో సిగ్నల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని.. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదాపై ప్రజలు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని.. ఇకనైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

చండీ హోమం

చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

కందుకూరు, మార్చి 10: శ్రీమాత విజ్ఞాత ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో దాసర్లపల్లిలోని దివంగత జనార్దన శర్మ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం చండీ ఉపాసకులు రేవల్లి రాజశర్మ చండీ హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

తిరునగరి రాధాకృష్ణ (సైదాబాద్ జోన్ ఉప విద్యాశాఖ అధికారి)

సైదాబాద్, మార్చి 10: ఈనెల 18 నుంచి జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సైదాబాద్ జోన్ ఉప విద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణ తెలిపారు. సైదాబాద్ జోన్ పరిధిలోని 22 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని.. ఇందులో మూడు ప్రభుత్వ, రెండు ఎయిడెడ్, 17 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 2,429 మంది బాలురు, 2,457 బాలికలు.. మొత్తం 4,886 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

నిర్ణీత సమయంలో..

పది పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను సోమవారం నుంచి విద్యార్థులకు అందజేస్తున్నాం. ఆన్‌లైన్‌లో కూడా డౌన్‌లోడ్ చేసుకునేందుకు అనుమతి ఇస్తామని చెప్పారు. సకాలంలో హాల్ టికెట్లు తీసుకొని.. పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలో చేరుకోవాలని సూచించారు.

పకడ్బందీ ఏర్పాట్లు..

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించాం. పర్యవేక్షణకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లు, పేపర్ పాయింట్ కస్టోడియంట్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించి.. అవగాహన కల్పించామని తెలిపారు. పరీక్షా సమయాల్లో విద్యుత్ కోతలు, కేంద్రాల్లో పారిశుధ్యం లోపించకుండా ఆయా శాఖల సమన్వయంతో సక్రమంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలెటర్లు, విద్యార్థులు సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని, రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామని, గత ఏడాది రికార్డును అధిగమిస్తామని పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా యువత పయణించాలి

చిత్రసీమకాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

మన్సూరాబాద్, మార్చి 10: సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా యువత పయణించాలని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఆదివారం జ్యోతిరావు పూలే ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ చిత్రసీమ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య యొక్క ఆవశ్యకతను మహిళలకు తెలియజేసి సమాజ అభివృద్ధికి పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి కళ్లెం నర్సింహారెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పుల్లయ్య, పృథ్వీరాజ్, నర్సింహారావు, ఎర్ర మహేందర్, విఠల్ రెడ్డి, రఘుపతి, ఆంజనేయులు, సాయి, ఉత్సవ కమిటీ సభ్యులు మేడిగ శ్రీధర్, స్వామి, నాగరాజు, కేవీగౌడ్, రాజు, నరేశ్ తదితరులున్నారు.

శ్రీబాలాజీనగర్ కాలనీ నూతన కార్యవర్గం

సంక్షేమ సంఘం అధ్యక్షుడు మందడి సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గంజి వెంకటేశం

మన్సూరాబాద్, మార్చి 10: మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీబాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కాలనీకి చెందిన దుర్గెం పూడి సాంబిరెడ్డి, టి.శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి.. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా మందడి సురేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా దుర్గెం పూడి సాంబిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంజి వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా సీహెచ్.సుధీర్‌రెడ్డి, కోశాధికారిగా టి.శ్రీశైలం, సంయుక్త కార్యదర్శిగా బి.మోహన్‌రెడ్డి, సంస్కృతిక కార్యదర్శిగా డి.ఉమ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మందడి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో త్వరలో మరోసారి సమావేశమై పూర్తిస్తాయి కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఘనంగా బచ్పన్ స్కూల్ వార్షికోత్సవం

మన్సూరాబాద్, రాగాల ఎన్‌క్లేవ్‌లోని బచ్పన్ స్కూల్ స్నాతకోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్‌ను అందజేసిన దృశ్యం

మన్సూరాబాద్, మార్చి 10: మన్సూరాబాద్ డివిజన్ పరిధి రాగాల ఎన్‌క్లేవ్‌లోని బచ్పన్ స్కూల్ స్నాతకోత్సవాలను ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బచ్పన్ అకాడిమక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ రూపారెడ్డి, మన్సూరాబాద్ అకాడమిక్ హైట్స్ కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రూపారెడ్డి మాట్లాడుతూ.. బాల్యదశ నుంచే చిన్నారులకు ఒక లక్ష్యంపై దిశా నిర్దేశం చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. చిన్నారులు దేశానికి చెందిన విలువైన ఆస్తులని.. వారి చేతుల్లోనే దేశ పురోగతి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బచ్పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ అడ్మిన్ బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీఓ నం.118ని వెంటనే సవరించాలి

జీఓ నం.118ని వెంటనే సవరించాలని కోరుతూ శ్రీసాయినగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్, మార్చి 10: జీఓ నం.118ని వెంటనే సవరణ చేయాలని కోరుతూ నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయినగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు దయానంద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. సాయినగర్‌తో పాటు పరిసర కాలనీల్లో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కోసం గతంలో తీసుకొచ్చిన జీఓ నం.118తో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఈ జీఓను వెంటనే సవరణ చేయాలని లేనిపక్షంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఎల్బీనగర్ నియోజవర్గంలోని 44 కాలనీలకు చెందిన ఇండ్ల క్రమబద్ధీకరణ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవితాంతం కష్టపడి సంపాదించి లక్షలు వెచ్చించి కొన్న స్థలాలు, నిర్మించిన భవనాలను ఆక్రమించుకున్నట్లు చూపడం అన్యాయమని తెలిపారు. సాయినగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఫైనాన్స్ సెక్రటరీ శ్రీనివాసాచార్యులు, కాలనీవాసులు నాగేంద్రప్రసాద్, లాలయ్యగౌడ్, సత్యనారాయణ రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వీరాంజనేయులు, అశోక్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీర్ బాటిల్‌తో తలపై మోదీ..

మాదన్నపేట, మార్చి 10: మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు గొడవ పడి.. బీరు సీసాలతో దాడి చేసిన ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం దోబీఘాట్ పరిధిలోని శివం వైన్స్ వద్ద సికేందర్ మద్యం సేవిస్తున్న క్రమంలో అక్కడికి వచ్చిన అతడి స్నేహితుడు ఆసిఫ్ మద్యం మత్తులో గొడవపడి బీర్ బాటిల్‌తో తలపై దాడి చేశాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచార రథాలు ప్రారంభం

మూసారాంబాగ్‌లోని ఎస్‌బీఐ కాలనీ పార్కువద్ద వాహనాలు ప్రారంభించి.. కరపత్రాలు ఆవిష్కరిస్తున్న భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి

మలక్‌పేట, మార్చి 10: వికసిత్ భారత్ సంకల్ప పత్రం కోసం బీజేపీ ప్రజలనుంచి సలహాలు స్వీకరించటం జరుగుతుందని మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్‌ఈడీ తెరలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన వాహనాల(ప్రచార రథాలు)ను ఆదివారం మూసారాంబాగ్‌లోని ఎస్‌బీఐ కాలనీ పార్కువద్ద ప్రారంభించి.. గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కొప్పుల దినేశ్, సురేందర్, మోహన్‌రెడ్డి, మహేశ్వర్, రాజు, రమేశ్ రెడ్డి, ఉమేశ్, రమాదేవి, సంతోష, తులసీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధురానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న మహిళలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరామ్‌నగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ప్రసంగిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, మార్చి 10: నాగోల్ డివిజన్ పరిధి మధురానగర్‌కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి కార్పొరేటర్ చింతల అరుణ ముఖ్య అతిథిగా హాజరై.. కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతల అరుణ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్‌కాలనీలో..

మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీరామ్‌నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్లో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురుషులతో సమానంగా ప్రతి రంగంలోనూ స్త్రీలు రాణిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకురావల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణి, హరిత ప్రభ, రమ్య, మూల మోహన్‌రెడ్డి, సత్తయ్య, రవీందర్‌రెడ్డి, శివప్రసాద్, పవన్‌కుమార్, వేమన్‌రెడ్డి, సుదర్శన్, బాలు, సాయినాథ్, రాంరెడ్డి, కొప్పుల కొండల్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.